






నగరవాసులను ఆహ్లాదరపరిచేందుకు సాగరతీరంలో మరో పార్కు అందుబాటులోకి వచ్చింది. 26 కోట్ల రూపాయలతో హెచ్‌ఎండీఏ అభివృద్ధి చేసిన లేక్‌ఫ్రంట్ పార్కు ఆదివారం ప్రారంభం కానుంది. ఉదయం 5 నుంచి రాత్రి 11 వరకు సందర్శకులను అనుమతిస్తారు. 11వేల రూపాయలు చెల్లిస్తే.. ఇక్కడే వంద మందికి మించకుండా గెట్ టుగెదర్, బర్త్‌డే పార్టీలు కూడా చేసుకునే సదుపాయం కూడా ఉంది.

9

## పక్షి ప్రపంచం.. రండి వీక్షిద్దాం

12



రణగొణ ధ్వనులకు కాస్త దూరంగా.. ప్రకృతికి దగ్గరగా వెళితే వినసొంపైన పక్షుల కిలకిలరావాలు మదిని మీటి పరవశింపజేస్తాయి. రోజువారీ అలసట నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అలా ప్రకృతికి చేరువయ్యే బర్డ్‌వాక్ కార్యక్రమాన్ని హైదరాబాద్ బర్డింగ్ పాల్స్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో శనివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా.. ఓ చిటారు కొమ్మన కనువిందు చేసిన పక్షులు

## ఔటర్ సైకిల్ ట్రాక్ నేటి నుంచి అందుబాటులోకి

సాయంత్రం 6 గంటలకు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



దాల్ మే కుచ్ కాలా హై

# అప్పుడు ఒట్టేసి.. ఇప్పుడు మొహం చాటేసి..

## సీటుకు నోటుపై రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరి



- ఈటల ఆరోపణలు చేసినప్పుడు అడగకుండానే అమ్మవారిపై ఒట్టు
- మహేశ్వరం టికెట్ వ్యవహారంలో మాత్రం మొహం చాటేసిన టీపీసీసీ అధ్యక్షుడు
- డబ్బులు ఇవ్వలేదని నేను ఒట్టేస్తాను
- బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత
- రేవంత్ సహా నలుగురం ఒట్టేద్దాం
- బహిష్కృత నేత మనోహర్‌రెడ్డి

సెంటర్ స్ప్రెడ్‌లో..

**కాంగ్రెస్ పార్టీలో** 'సీటుకు నోటు' వ్యవహారం మరింత ముదురుతున్నది. 'మహేశ్వరం కాంగ్రెస్ టికెట్ కావాలంటే 5 ఎకరాలు..10 కోట్లు ఇచ్చుకోవాల్సిందే' అంటూ సంచలనం సృష్టించిన అంశం పార్టీ అధిష్ఠానాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ముఖ్యంగా మహేశ్వరంతో పాటు రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ టికెట్ల కోసం భూములు, కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయనే వివరాలు ఒక్కొక్కటిగా బయటికొస్తుండటం ఆ పార్టీ నేతల్లో కలకలం సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో నిజాయితీని నిరూపించుకోవాల్సిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మొహం చాటేస్తుండటం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లోనూ అనేక అనుమానాలకు తావిస్తున్నది. బీజేపీ నేత ఈటల రాజేందర్ గతంలో ఆరోపణ చేసినప్పుడు ఎవరూ అడగకుండానే భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సొంత పార్టీ నేతలే బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నా మిన్నకుండటంతో ఆ పార్టీ నేతలే కొందరు 'దాల్ మే కుచ్ కాలా హై' అని ముక్కున వేలేసుకుంటున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ):**

## హమ్మయ్య..

### ఆ బాలుడు దొరికాడు

IV

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో బాలుడిని కిడ్నాప్ చేసిన యాచక ముఠా
- శనివారం ఆచూకీ లభ్యం.. బాలుడు క్షేమం
- పోలీసుల అదుపులో ఇద్దరు యాచకులు
- నిందితులను పట్టించిన లగేజీ బ్యాగ్, సెల్

సెంటర్ స్ప్రెడ్‌లో..



మహేశ్వరంలో శనివారం ముదిరాజ్ కుల భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి తదితరులు.

## సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీ రామ రక్ష

మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీ రంజిత్ రెడ్డి



పాదయాత్రలో భాగంగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్‌లు

## నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి

- కంటోన్మెంట్‌లో పాదయాత్రకు శ్రీకారం చుట్టిన లాస్యనందిత
- బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న స్థానికులు

సెంటర్ స్ప్రెడ్‌లో..